తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

12 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 314

పేజీలు : 8

వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## విద్యతోనే సమానత్వం



**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం**

- ఫూలే జయంతి సందర్భంగా స్మరించకున్న కెసిఆర్
- తెలంగాణ భవన్‌లో నివాలి అర్పించిన కెటిఆర్



తరంగాలు-హైదరాబాద్,

మహాత్మా జ్యోతిరావు ఫూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా ఫూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో -మిగతా 2 లో




## ఉద్యోగాల కల్పన ఏమయ్యింది

- రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు
- రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు

తరంగాలు-జైపూర్,

రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై -మిగతా 2 లో



## షబ్బీర్ నివాసానికి సీఎం రేవంత్

**రంజాన్ విందు ఇచ్చిన అలీ**

తరంగాలు-హైదారాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి -మిగతా 2 లో



## కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ

**వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌పై వేటు**

తరంగాలు-న్యూఢిల్లీ,

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. కేజీ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌పై వేటు పడింది. అతని నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ మేరకు బిభవ్‌ను విధుల నుంచి తొలగించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు విజిలెన్స్ స్పెషల్ సెక్రటరీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో ఉన్న ఓ ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని బిభవ్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అతడు -మిగతా 2 లో



## కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది

**లోక్‌సభ ఎన్నికల్లో దానికి బుద్ది చెప్పాలి**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

తరంగాలు-సిద్దిపేట,

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరువు తెచ్చిందని విమర్శించారు. తెలంగాణలో లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ అయినా రైతులు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలి... రుణామాఫీ కానివారు బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ఓట్లు కోసం వచ్చే ఆ పార్టీ నేతలను మహిళలు చీపురు కట్టలతో తరమాలాని వార్నిగ్ ఇచ్చారు. గురువారం నాడు చిన్నకోడూరు మండలం పెద్ద కోడూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్ రావు, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజా శర్మ పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం వహించొద్దు.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు -మిగతా 2 లో



## కవితకు మరో షాక్

**జైలులోనరే అరెస్ట్ చేసిన సిబిఐ**

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును -మిగతా 2 లో



## విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి


**ఇద్దరు వ్యక్తులకు రెండేళ్ల జైలుశిక్ష**

**కోర్టు తీర్పుపై ఎండి సజ్జన్నార్ హర్షం**

తరంగాలు-గద్వాల,

గద్వాల జిల్లాలో కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు స్థానిక కోర్టు రెండేళ్ల -మిగతా 2 లో

## కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు



తరంగాలు-కరీంనగర్,

వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత -మిగతా 2 లో

## ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

**జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్**

**రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని సిఎం హెచ్చరిక**



తరంగాలు-హైదరాబాద్,

జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు -మిగతా 2 లో

ఎడిటర్ : రచ్చం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463 తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# ఉద్యోగాల కల్పన ఏమయ్యింది

(మొదటి తరువాయి)

ఘాటు వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదలతో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ పెద్దలు పట్టించుకోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం డిమాండ్ చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వండి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమాన్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు కనిపించరు. మీడియాను కేవలం 15-20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు' అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు. రానున్న ఎన్నికలు దేశంలోని పేద ప్రజలకు, 22-25 మంది బిలియనీర్లకు మధ్య జరిగే పోరు అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీని 15-20 మంది పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మాఫీ చేసిన సొమ్ముతో 24 సంవత్సరాల పాటు దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించవచ్చని రాహుల్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా రైతులు పన్నులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ప్రచారం సందర్భంగా రాహుల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోని గుర్తుచేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)

కేజీవ్రాల్‌కు పర్సనల్ సెక్రటరీగా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపింది. ఈ నియామకంలో అవకతవకలు జరిగాయని గుర్తించినట్లు పేర్కొంది. పాలనా వ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం అని, ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదని విజిలెన్స్ విభాగం తెలిపింది. బిభవ్‌పై నమోదైన అభియోగాలు తీవ్రమైనవని, వాటిపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిభవ్ కుమార్‌ను ఈడీ అధికారులు సోమవారం విచారించిన విషయం తెలిసిందే. మనీలాండరింగ్ యాక్ట్ కింద అతడి స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు చేసింది. ఈడీ విచారణ అయిన మూడు రోజులకే బిభవ్‌ను విధుల నుంచి తొలగించడం గమనార్హం. బిభవ్‌పై వేటు వేడయంపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. ఈ మేరకు బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. తమ పార్టీని అన్ని విధాలా దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించింది. తొలుత తప్పుడు కేసులో సీఎం కేజీవ్రాల్‌ను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేజీవ్రాల్ వ్యక్తిగత కార్యదర్శి సహా ఆయన సిబ్బంది మొత్తాన్ని తొలగించే పనిలో పడ్డారని మండిపడింది.

# షబ్బీర్ నివాసానికి సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శుభాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం సిఎంరేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో చర్చ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

# విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి

(మొదటి తరువాయి)

జైలు శిక్షతో పాటు రూ.500 చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. బీ కృష్ణయ్య అనే కండక్టర్ గద్వాల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. 15 మార్చి 2015న అలంపూర్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న బస్సులో డ్యూటీలో ఉన్నారు. అలంపూర్ వద్ద తాగిన మత్తులో చాకలి శ్రీనివాస్, గోపి బస్సు ఎక్కి డోర్ వద్దే నిల్చని అసభ్యంగా ప్రవర్తించారు. బస్సెక్కే ప్రయాణికులను అసభ్యంగా తాకడం, ఉమ్మివేయడం వంటి వికృత పనులు చేస్తుండడంతో గమనించిన కండక్టర్ ఇద్దరిని మందలించారు. దాంతో కోపోద్రిక్తులైన ఇద్దరు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. తిరుగు ప్రయాణంలోనూ మళ్లీ అదే బస్సెక్కి కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గద్వాల కోర్టు తీర్పును వెలువరించింది. ఇద్దరిని దోలుషుగా తేల్చింది. ఇద్దరికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే సహించమని స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, ఆర్టీసీ అధికారులకు యాజమాన్యం తరఫున అభినందనలు తెలిపారు

# విద్యతోనే సమానత్వం

(మొదటి తరువాయి)

శానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్





ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷-టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎలాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్ రాంరెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులు కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య హయాంలో 6 గంటలు మాత్రమే కరెంట్ వచ్చేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంట్, సాగునీరు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేస్తే మన కంటిని మనం పొడుచుకున్నట్లేనని ఎద్దేవా చేశారు. సిద్దిపేట అభివృద్ధిని ఓర్వని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గతంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు ఏ ఒక్క హామీని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అందుకే మొన్నటి అసెంబ్లీ ఆయనను దుబ్బాక ప్రజలు ఘోరంగా ఓడించారని అన్నారు. 10 ఏళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని.. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. బీజేపీ నల్ల చట్టలు తెచ్చి 700మంది రైతులను పొట్టన పెట్టుకుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి గులాం గిరి చేస్తే, గులాబీ జెండా పట్టుకున్నోళ్లు జై తెలంగాణ అని నినదిస్తారని హరీశ్‌రావు అన్నారు. తాను కలెక్టర్‌గా ఉన్న సమయంలో మెదక్ ఉమ్మడి జిల్లాను ఎంతో అభివృద్ధి చేశానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ప్రజల ఆదరణతో తాను ఎంపీగా పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నానని చెప్పారు. తాను అంచెలంచెలుగా కలెక్టర్ వరకు ఎదిగానని అన్నారు. తాను ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద బలహీన వర్గాలకు సహాయం అందిస్తానని వెంకట్ రాంరెడ్డి హామీ ఇచ్చారు.



# కవితకు మరో షాక్

(మొదటి తరువాయి)

దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు

(మొదటి తరువాయి)

మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్టు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

# ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

(మొదటి తరువాయి)

పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మోసపోయామని గోసపడుతున్న ప్రజలు

**-గిరిజన తండాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ**
**-ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో తాండ్ర వినోద్ రావు ముమ్మర ప్రచారం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రెండు సార్లు బీఅర్ఎస్, తాజాగా కాంగ్రెస్ మోసపూరిత మాటలకు బలై ప్రజలు గోసపడుతున్నారని ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఇక తమను ఆదుకోవాల్సింది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపి మాత్రమేనని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధిపై ఈ గడ్డబిడ్డగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితర నాయకులతో కలిసి అసెంబ్లీ సెగ్మెంట్ లో గురువారం జరిపిన ఎన్నికల పర్యటనలో ఆయన పలు గ్రామాల్లో ప్రసంగించారు. ముందుగా, రఘునాథపాలెం మండలంలో మండల అధ్యక్షులు కోట్లపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినోద్ రావు స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఖమ్మం నియోజకవర్గం ఎంతో వెనకపడిపోయిందన్నారు. తనకు ఈసారి అవకాశం ఇస్తే ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం దేవస్థానాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా మోడీ ప్రభంజనం ఉందనీ, రాబోయే ఎన్నికల్లో తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు ఈర్జాల రాంబాబు, మండల కార్యదర్శి బాలాజీ, ఎస్టీ మోర్చా నాయకులు హరీష్, మండల నాయకులు ఐల నరేష్, బూత్ నాయకులు నాగేశ్వరరావు , హరిలాల్, రమేష్, ప్రసాద్, స్వామి దాస్, తదితర నాయకులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం నుండి చేరుకొమ్మ తండా వెళ్లే దారిలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రోజువారీ వేతనం రెండు వందల రూపాయల నుండి మూడు వందల రూపాయలు పెంచారని తెలిపారు. ఉపాధి హామీ మహిళా కూలీలతో వినోద్ రావు ముచ్చటిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ మహిళలకు ఇస్తున్న పథకాలు అవి అమలు అవుతున్న తీరు గురించి వారికి వివరించారు. చేరువుకొమ్ము తండాలో పర్యటించారు. తండాలో ఇంటింటికి వెళ్లి కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలందరికీ ఉచిత వాక్సిన్ ఇచ్చిన ఘనుడు మన నరేంద్ర మోడీ అని ఆయన తెలిపారు. గణేశ్వరం, చింతకుర్తి, ఈర్లపూడి, పంగిడి గ్రామస్థులతో మాట్లాడుతూ అభివృద్ధిలో దేశం ఎలా దూసుకుపోతుందో ప్రజలందరూ గమనించాలన్నారు . అనంతరం పంగిడి గ్రామానికి చెందిన నూతన వధూవరులు బానోత్ చందర్ నాయక్ శ్రావ్యలను ఆశీర్వదించారు. రాంక్యాతండాలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. అక్కడి ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ దారులు మరియు యువకులతో మాట్లాడుతూ - ఇప్పటివరకు ఖమ్మం నుండి పార్లమెంట్ కు ఎన్నికైన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్ర ప్రభుత్వ నుండి నిధులు తెచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈసారి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గిరిజన తండాలు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బూడిదంపాడు పర్యటనలో సర్పంచ్ ఇంతకుముందు ఉత్తమ సర్పంచ్ అవార్డు పొందిన నాగుల్ మీరా సాహెబ్ ని కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఖమ్మం టౌన్ లో వినోద్ రావు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ అభ్యర్థి వెంట జిల్లా నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, చావా కిరణ్, పోట్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

ధాన్యం సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం కలెక్టర్ అన్నపురెడ్డిపల్లి మండల పరిధి గుంపెన, నామవరంలలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కోతలు చాలా చోట్ల పూర్తయ్యాయని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 128 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసి ప్రారంభించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, తేమ పరీక్ష పరికరం, తూర్పారబట్టిన యంత్రం, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతులు ఎఫ్ఏక్యూ ప్రకారం తేమశాతం, తాల్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసి పరిశీలించి, తేమ శాతం ఎంత ఉందని తనిఖీ చేశారు. ఏ మిల్లుకు ట్యాగ్ చేసింది ఆ మిల్లుకు పంపాలని, ఏ రోజు సేకరించిన ధాన్యం అదే రోజు రవాణ అయ్యేలా చూడాలన్నారు. కౌలు రైతుల జాబితా తయారు చేసి ముందస్తుగా టోకెన్లు ఇవ్వాలని, ధాన్యం డబ్బుల చెల్లింపులో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త తీసుకోవలన్నారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ దిగుబడి ఎలా ఉంది, కేంద్రాల్లో ధాన్యం అమ్ముతున్నారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొచ్చేలా రైతులను ప్రోత్సాహించాలని వ్యవసాయ అధికారులను



ఆదేశించారు అనంతరం కలెక్టర్ నామవరం గ్రామంలో నీటి సరఫరా స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవా లని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాలలోని నీటి నిలువలను వృధా చేయకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అయినప్పటికీ ప్రజలు త్రాగు నీటని వృధా చేయరాదని నిత్యవసర అవసరాలకు ముడి నీరును ఉపయోగించుకోవాలని కోరారు గ్రామాలలో ఉన్నటువంటి బోర్ వెల్స్ పనితీరును గ్రామాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు , మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు వేణుగోపాల్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఎం సివిల్ సప్లై అధికారి త్రీనాథ్ బాబు, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, అశ్వారావుపేట ఇంచార్జి ఏ డి ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

**-మా నాయకుడు రేవంత్ రెడ్డియే**
**-మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య**

**తరంగాలు-నల్గొండ,**

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

## ప్రముఖ యన్ ఆర్ ఐ వేమూరి అజయ్ అన్న యూత్ ఆధ్వర్యంలో సిరిపురం లో సరుకుల ఫంపిణీ.



**తరంగాలు //వైరా//**

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో వేమూరి అజయ్ అన్న యూత్ అంబేద్కర్ యువజన సంఘం, టి ఎస్ ఎస్ ఏ, యన్ ఆర్ ఐ, విభాగం అధ్యక్షులు వేమూరి అజయ్ అన్న ఈరోజు ముస్లిం సోదరులకు ఒక్కో కుటుంబానికి ఒక లీటర్ పాలు ఒక కేజీ పంచదార హాఫ్ కేజీ సేమియాలు మొత్తం 120 కుటుంబాలకు గ్రామంలో ఉన్న ముస్లింలందరికీ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పఠాన్ జానీ బోధన చారి కూరాకుల గోపి నారపోగు తిరుపతిరావు షేక్ జమీల్ ఇనపనూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి భాపూలే 198వ జయంతి.



**తరంగాలు //ఖమ్మం టౌన్**

జయంతి వేడుకలలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం. మహాత్మ పూలే కు భారతరత్న ప్రకటించాలి అంబేద్కర్ యువజన సంఘం. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించన పూలే జయంతి కార్యక్రమనికి ముఖ్య అతిది గా విచ్చేసిన సత్యం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతు మహాత్మ పూలే కి భారతరత్న ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేసినారు, సామజిక విప్లవకారుడు బడుగుల అసజ్యోతి మహిళా లకు విద్య నాదించిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు అనంతరం మహిళకు పిల్లలకు పండ్లు పులిహోర పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో కల్పన జాన్సీ ఖాన్ శ్రీను అన్నపూర్ణ జ్యోతి తులసి రమేష్ కొండలు లక్ష్మి విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి...

**– నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు**



**తరంగాలు/కేసముద్రం/**

గురువారం కేసముద్రం మండల కేంద్రంలో ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడు సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, బండారు దయాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ల యాదవ రెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, బాబురావు, చరణ్ గౌడ్, మహేష్, మునిష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న రేవంత్

## -ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆరోపణలు



**తరంగాలు-హైదరాబాద్,**
సిఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని... ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విరుచుకుపడ్డారు. మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారన్నారు. స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. పార్టీ మారిన కడియం, తెల్లం వెంకట్ రావుపై అనర్హత పిటిషన్ ఇవ్వడానికి కలిసే అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పోస్టల్ ద్వారా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు పిటిషన్ పంపుతున్నామని చెప్పారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మూడు మాసాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్నారు. అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో దీక్షలు చేస్తామని.. వారి ఇళ్ల ముందు నిరసన తెలుపుతామని అన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పారని.. మరి ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలని ప్రశ్నించారు. మారిన ఎమ్మెల్యేలను కొట్టాలా? లేకపోతే... చేర్చుకుంటున్న రేవంత్‌ను రాళ్లతో కొట్టాలా? అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ ఫిరాయింపుల తీర్మానం పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కన్ఫ్యూజన్ పార్టీ అంటూ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

# బిఆర్ఎస్ ప్రచార రథాలకు శ్రీకారం




**తరంగాలు-సంగారెడ్డి,**
మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకార్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంద న్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దీవెనలతో శుభాలు కలగాలి: జగన్



**తరంగాలు-అమరావతి**
కఠిన ఉపావస దీక్షల విరమణ రోజు జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలుగాలని ఆకాంక్షించారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి , సర్వమానవ సమత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలువాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు అతిపెద్ద పండుగ రంజాన్‌లో ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలపై అల్లా కరుణ ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనంద, ఐశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని వేడుకున్నారు.

# అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతి రావు ఫ్యూలే

**తరంగాలు /సంగెం**
అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే అని జ్యోతిరావు పూలే మండల కార్యదర్శి కోదూరు వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా కోదూరు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజం కోసం అలాగే సమానత్వం, హక్కుల కోసం అహర్నిశలు, ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సత్యశోధ అనే సంస్థ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలు వారికి విద్యాబుద్ధులు అందించి చైతన్యవంతులు చేయడం, అలాగే పేదల జీవితాల్లో మార్పు కోసం ముఖ్యంగా మహిళల విద్య కోసం, మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహంకాళి యాదగిరి, శరత్ బాబు, ఏపీ ఆర్, మునుకుంట్ల చంద్రశేఖర్, నాగార్జున శర్మ, నల్ల తీగల



రవి, బొజ్జ సురేష్, సునీల్, సదిరం రవి, రాజశేఖర్, రాజు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దైవ సేవ మానవుని గొప్ప బాధ్యత

**-అంతర్జాతీయవర్తమానికులు అపోస్తలుడు ప్రవక్త పాస్టర్ ప్రవీణ్ , సిస్టర్ షారోన్**
**-ఘనంగా దైవ భక్తి గీతము ఆడియో విడుదల**

**తరంగాలు/మహబూబాబాద్/**
గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏసు శక్తి సహవాసం చర్చిలో బిషప్ లివింగ్ వాటర్ మరియు బిషప్ తల్లి షీబా అమ్మ అధ్యక్షతన జరిగిన దైవ సేవకుల సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రముఖ అంతర్జాతీయ దైవ వర్తమానికులు అపోస్తలుడు ప్రవక్త పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరియు షారోన్ సిస్టర్ లు పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన దైవ సేవకులను ఉద్దేశించి సువర్తమానము అందించారు. ప్రపంచంలోని అన్ని బాధ్యతలు కంటే దేవుని సేవ చేయడం గొప్ప ధన్యత అని అన్నారు. దైవ సేవ చేస్తున్న వారిని వాక్యము ద్వారా ఎంతో బలపరిచారు. మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి




కుమారస్వామి రచించిన దైవ భక్తి గీతమును ఆడియో రిలీజ్ చేయడం జరిగింది అలాగే శ్రీనివాస్ ,బాలు అద్భుతంగా భక్తి గీతాలను ఆలపించి దేవునిని మహిమ పరిచారు. ఈ కార్యక్రమంలో బల్లెం మార్క్ , గుగులోత్ మంగీలాల్ , బొబ్బిలి వినోద్ , జిపి కమల్ కుమార్ , బరిగల జేమ్స్ , జటంగి దేవిడ్ , జంగాల జాన్సన్ , పిల్లి సారంగపాణి, ఎలుక ప్రభు జీవన్ , బుచ్చన్న నాయక్ ,వెంకటరెడ్డి మరియు జిల్లాలోని అన్ని మండలాల నుండి దైవ సేవకులు మరియు సేవకురాల్లు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని మహిమ పరిచారు.

# నూతన ఆలయాన్ని దర్శించుకున్న చైర్మన్ ఇనుగాల, కార్పొరేటర్ గద్దబాబు





**తరంగాలు /సంగెం**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామచంద్ర స్వామి దేవస్థానాన్ని కూడా చైర్మన్ ఎన్నికల వెంకట్రాంరెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు దర్శించుకున్నారు. ఈ నూతన ఆలయం నిర్మాణంలో భాగంగా గ్రామంలో ఘనంగా మూడు రోజులుగా పూజలు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి కూడా చైర్మన్ ఇనునుగాల వెంకట్రాంరెడ్డి, 17 డివిజన్ కార్పొరేటర్ గద్దే బాబు నూతన ఆలయాన్ని దర్శించుకుని కోదండరామ చంద్ర స్వామి వారి పూజలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు ఈ సందర్భంగా కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఆలయాన్ని నిర్మించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకున్నారు . కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ గాడేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయం ప్రారంభోత్సవ సందర్భంగా గాడేపల్లి గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దల సహకారంతో ఆలయం నిర్మించారు. ఈ మూడు రోజుల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలి మూడు రోజుల పండుగ సందర్భంగా గ్రామానికి ఆలయ కమిటీకి అన్ని రకాలుగా సహకరిస్తానని కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి గ్రామ కమిటీ గ్రామ పెద్దలు యువకులు మహిళలు వేద పండితులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పరామర్శ

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎనుమాముల రెడ్డిపాలెం కార్లర్స్ మార్క్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంగారపు బాబు ను ఇటీవల కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనలో గాయపడిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు గురువారం వారి నివాసానికి వెళ్లి అతని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.అనంతరం అదే గ్రామానికి చెందిన సురా సతీష్ కిడ్నీ సమస్య తో బాధపడుతున్నాడని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి అతని పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ ప్రజానీకం ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి వారి కాలనీ సమస్యలు విన్నవించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మార్నేని వెంకటేశ్వరరావు, గడ్డం శివరాం ప్రసాద్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సీనియర్ నాయకులు అదుప మహేష్, సౌరం చిన్నయ్య, సౌరం అభిలాష్, పత్రి రాజేష్, శంకర్, పురాణం రవి, తూర్పాటి సారయ్య, ఈర్ల రాజేందర్, యూత్ నాయకులు సౌరం టోనీ, పైసా మహేష్, అఖిల్, పిట్ట సుధీర్ తో పాటు మహిళలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హెటిరోతో రేవంత్ సెటిల్‌మెంట్

-బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపణ



**తరంగాలు-హైదరాబాద్,**
గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని అడ్డు పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి వేల కోట్లు సెటిల్మెంట్లు చేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని.. సీఎం రేవంత్ రెడ్డి 5 ఏళ్లలో సగం రోజులు మాత్రమే సీఎంగా ఉంటారని.. ప్రతిపక్షాలు తరచూగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై ఏలేటి మహేశ్వరరెడ్డి కూడా మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అంటే.. వంతుల వారిగా అని.. తన వంతు ముఖ్యమంత్రిగా పదవీ కాలం ఎన్నిరోజులని ఢిల్లీ కాంగ్రెస్ హై కమాండ్‌ను అడగటానికి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారని మహేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సొంత మనుషులతో కలిసి రేవంత్ ధరణిపై కన్నేశారని విమర్శించారు.
హెటిరో డగ్స్ అధినేత పార్థసారథిరెడ్డికి చెందిన 15ఎకరాల భూమి విషయంలో భారీ సెటిల్మెంట్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. తంలో పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమిపై కోర్టుకెళ్లిన రేవంత్.. ఇప్పుడు ఆయనతో ఎలా సెటిల్మెంట్లు చేసుకున్నారని ప్రశ్నించారు. జీవో నంబర్ 37తో పార్థసారథిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సహకరించారని విమర్శించారు. ప్రభుత్వ రేటు ప్రకారం పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమి విలువ రూ. 505కోట్లు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై రేవంత్.. రీ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని ఆక్షేపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయకుండా.. రేవంత్ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణలో జరుగుతోన్న .. ఆర్, బీ.. టాక్స్‌పై బీజేపీ దగ్గర ఆధారాలున్నాయని తేల్చిచెప్పారు. ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి ఇంటికి సీఎం రేవంత్ పోగానే.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభద్రతాభావంలో ఉన్నారన్నారు. అవినీతి ఆధారాలు బయటకు వస్తున్నాయని.. డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు సచివాలయంలో ఆరో అంతస్తును బంద్ చేయించారని మహేశ్వరరెడ్డి సెటైర్లు గుప్పించారు.

# ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

-దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు
-హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**తరంగాలు-హైదరాబాద్,**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కడియం కావ్య

-రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి..





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
ముస్లింలకు అత్యంత పవిత్రమైనటువంటి రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ బొక్కల గడ్డ ఈద్గాలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతరరం ఈద్గాలో విచ్చేసినటువంటి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు. మత సామారస్యాన్ని లౌకిక వాదాన్ని కాపాడేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసి మెలిసి సుఖసంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో



ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ మొసలి కన్నీరు

-పూలే ఆశయాలను కొనసాగిస్తున్న మోదీ ప్రభుత్వం
-బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్



**తరంగాలు-హైదరాబాద్,**
బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం పని చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు. గత పాలకులు విస్మరించిన వర్గాలకు మోదీ సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. అభినవ జ్యోతి బాపూలే నరేంద్ర మోదీ అని కొనియాడారు. విద్యారంగంలోనే కాకుండా ఉపాధి రంగంలో సైతం అణగారిన వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. విశ్వకర్మ యోజన ద్వారా బలహీన వర్గాలను మోదీ ఆదుకుంటున్నారన్నారు. గణాంకాల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు ఆడుతోందన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ బీసీ గణన అంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అడుగడుగునా అవమాన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని .. ఆ ఎన్నికల్లో 46 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే సీఎం రేవంత్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల హక్కులను కాలరాస్తున్నారని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సానుభూతి కోసం రేవంత్ యత్నాలు: డికె అరుణ



**తరంగాలు-మహబూబ్‌నగర్**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ నాయకురాలు డీకే అరుణ మండిపడ్డారు. తనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఎన్నికల్లో గెలవాలనుకోవడం కుట్ర అవుతుందా ? అని ఆమె ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే సానుభూతి కోసం రేవంత్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. రేవంత్‌లో అధికార పీఠంపై కూర్చున్న 3 నెలలకే అభద్రతా భావం కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో పర్యటించొద్దని చెప్పడానికి రేవంత్‌కు అధికారం లేదన్నారు. ఆ ప్రాంతంలో గొడవలు సృష్టించడానికి మాకు సంబంధం ఏంటని ప్రశ్నించారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు



**తరంగాలుద-ఉప్పునుంతల**
నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం దుందుభి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన గుంతల ఎస్సై లెనిన్ తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న రంగంపేట గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ కాంసనపల్లి గ్రామానికి చెందిన జంగయ్య తెలుగు పల్లి గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ లింగాల మండలం సురాపూర్ గ్రామానికి చెందిన కురుమూర్తి పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఎవరినైనా సరే అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని. ఎస్సై లెనిన్ తెలిపారు

## అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి...

### -డిసిసిబి బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు...



వర్ధన్నపేట-తరంగాలు

అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని డిసిసిబి బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ముస్లింలకు అత్యంత పవిత్రమైనటువంటి రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అన్వర్,అప్సర్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారి ఇంటికి వెళ్లి అక్కడికి విచ్చేసినటువంటి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, మాజీ బ్లాక్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పులి శ్రీనివాస్, అయిత సుధాకర్, యాకాంతం, దుబ్బాక శివ కుమార్,బెజ్జం పాపారావు, మహిళా నాయకురాలు పెద్ధబోయిన దేవేంద్ర,పాక సుజాత, మల్లేపాక భాస్కర్, కొండేటి సుధాకర్, చింత మురళి, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ట్యాంకర్ కు తృటిలో తప్పిన ప్రమాదం

### -కాలువ పై ఉన్న కల్వర్టు విరిగి ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్




తరంగాలు-గద్వాల

పెట్రోల్ ట్యాంకర్ కు తృటిలో తప్పిన ప్రమాదం. కాలువ పై ఉన్న కల్వర్టు విరిగి ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్. వివరాలకు వెళితే.. హైదరాబాదు నుంచి గద్వాలకు ఆర్టీసీ పెట్రోల్ బంకు వస్తున్న 12 వేల లీటర్ల లోడుతో వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ గద్వాల్ చేరుకోగానే పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్ కు దారి తెలియక పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఇరుకు రోడ్ లో రాజీవ్ మార్గ్ నుంచి ఎస్సీ హాస్టల్ రూట్ లో రావడం జరిగింది. 100 మీటర్ల దూరంలో ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ఒక కాల్వపై వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ బరువుకి కల్వర్టు విరిగి పెట్రోల్ ట్యాంకర్ అందులో ఇరుకపోవడం జరిగింది. డ్రైవర్ గమనించకపోవడంతో పెట్రోల్ ట్యాంకర్ కు పెద్ద ప్రమాదం తప్పింది. కల్వర్టు లో ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడి ఉంటే పక్కనే పెట్రోల్ బంకు ఉండడంతో పెద్ద ప్రమాదం జరిగేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కల్వర్టులో ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్ ని క్రేన్ సహాయంతో సురక్షితంగా బయటికి తీశారు. మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు ఈ కల్వర్టును సరిచేసి అక్కడ స్పీడ్ బ్రేకర్ వేసి భారీ వాహనాలకు దారి లేదని బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కోనసీమను క్రోధసీమగా మార్చిన జగన్

### -కలహాలు పెట్టి రాజకీయ పబ్బం
### -అంబాజీపేట సభలో పవన్ విమర్శలు

తరంగాలు-అంబాజీపేట



జగన్ మాఫియాను ఏపీ నుంచి తన్ని తరిమేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం నాడు అంబాజీపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. డొక్కా సీతమ్మ పుట్టిన నేల ఇదని చెప్పారు. పూలే జయంతి, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సీమగా ఉన్న కోనసీమను జగన్ కలహాల, కొట్లాట సీమగా చేశారని మండిపడ్డారు. రాజకీయ దురందురుడు చంద్రబాబు అని కొనియాడారు. కోనసీమలో క్రాప్ హాలిడే రాకుండా చూసుకుంటామని చెప్పారు. జగన్ కోనసీమకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2022 జూలైలో జగన్ పర్యటించి రూ. 30 కోట్లు హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వం మనకు అవసరం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

# దేశ అభివృద్ధి సమైక్యత కోసం బిజెపికి ఓటు వేయాలి

-హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోడీ నిలుస్తారు.
-బిజెపి పాలనలో దేశం దిగుమతుల నుంచి ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగింది.
-మోడీ వచ్చాక దేశంలో మతకలహాలు, కర్ఫ్యూలు కనుమరుగు.
-కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి.
-మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్.




తరంగాలు ప్రతినిధి/ హన్మకొండ

గతంలో కాంగ్రెస్ పాలన అవినీతిమయమైతే నేడు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి , మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గురువారం హంటర్ రోడ్ లోని వేద బాంకెట్ హాల్ లో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, పార్లమెంటు ప్రభారి మురళీధర్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,హన్మకొండ,వరంగల్ జిల్లాల అద్యక్షులు రావు పద్మ, గంట రవి కుమార్, మాజి ఎంపి చాడ సురేష్ రెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ ప్రధానిగా నిలువబోతున్నారని, అందుకు దేశ ప్రజానీకం మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. మోడీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు కరువయ్యాయని, కాంగ్రెస్ హయాంలో దేశానికి అన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక ఎగుమతులు చేసుకునే స్థాయికి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తిని చాటిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి బలపరిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగిపోయిందని నేడు అవినీతి రహిత పాలనను అందిస్తూ ఆదర్శ ప్రధానిగా మన ప్రధాని నరేంద్ర మోడీ నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆర్టికల్ 370 పేరుతో కాంగ్రెస్ దారుణాలు చేసిందని, ఆర్టికల్ 370 రద్దు చేసిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులు దొరకక ఇతర పార్టీల నాయకుల వేటలో ఉన్నారని, మేము ఇప్పటికే మండల స్థాయి వరకు ప్రచారం చేసుకుంటూ ముందుకు పోతున్నామని, ప్రజల మద్దతు కూడగట్టడంలో బిజెపి ముందు వరుసలో ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ అని కుటుంబ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కాంగ్రెస్ పార్టీ అవినీతి అసమర్థత వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించి మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ అవతారని అందుకు ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. నేడు (శుక్రవారం) మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో జరగబోయే పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అద్యక్షులు విజయ సంకల్ప సమ్మేళనంలో పార్లమెంట్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బహుజనుల జీవన దీపం

## మహాత్మా జ్యోతిభా పూలే

-వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్




తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట

భారతదేశ బడుగు బలహీన వర్గాలకు చదువు నేర్పిన తొలి మహాత్ముడు, బహుజన జీవుల జీవన దీపం మహాత్మా జ్యోతి భా పూలే అని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కొనియాడారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పూలే 197వ జయంతి వేడుకల్లో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ ముఖ్య అతిధిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని,స్త్రీలు సంఘంలో భాగస్వామ్యం కావాల్సిందేనని పోరాటం చేసి దేశాన్నే మేల్కొల్పిన మహనీయుడు అని తెలిపారు.భవితరాలకు స్ఫూర్తినిచ్చిన గొప్ప సంఘ సంస్కర్త ,అంటరాని తనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక కార్యకర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే అని గుర్తు చేశారు.ఆశయ సాధనకు నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని భవితరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,కౌన్సిలర్ సమ్మెట సుదీర్,మాజీ వార్డు సభ్యులు సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత యాకాంతం,సీనియర్ నాయకులు ఐత సుధాకర్, దుబ్బాక శివ,పులి శ్రీనివాస్,పాక సుజాత,కొండేటి బాలకృష్ణ,పెద్దబోయిన దేవేంద్ర,చింత మురళి, హన్మకొండ సుధాకర్,తుమ్మల యాకుబ్,బెజ్జం పాపారావు,రామగిరి వంశీ,మల్లెపాక భాస్కర్, కొండేటి సుధాకర్,దుబ్బాక రాజు,రామగిరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిని దుర్మార్గ పాలన నుంచి రక్షించుకోవాలి

-రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిందే
-చెత్తమీదా పన్ను వేసిన ఘనుడు జగన్
-అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ నిర్వహిస్తాం



తరంగాలు-అంబాజీపేట,

దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం - జనసేన - బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు.గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. గన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?అని ప్రశ్నించారు. 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు లాంఛనమే.. కూటమే గెలుస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం.. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ఎ÷-లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం.

# భర్తకు భరణం చెల్లించాల్సిందే

## -బాంబే హైకోర్టు కీలక తీర్పు



**తరంగాలు-ముంబయి,**
అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేడనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది. అయితే ఉద్యోగం లేకుండా తాను, పిల్లలను ఎలా చూసుకుంటుందో మహిళ వెల్లడించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం మహిళ తాను సంపాదిస్తున్న విషయాన్ని వివాదం చేయడం తగదని.. మహిళ తనకు ఉద్యోగం లేదని చూపించడానికి ఎలాంటి సాక్ష్యాలను సమర్పించలేదని జస్టిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అలాంటప్పుడు భర్తకు భరణం సమర్పించడంలో ఉన్న అభ్యంతరం ఏంటో మాజీ భార్య చెప్పాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న మాజీ భర్తకు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాల్సిన బాధ్యత భార్యపై ఉందని చెబుతూ కోర్టు తీర్పు వెలువరించింది.

# నిరుద్యోగులను నిండా ముంచిన బాబు, జగన్

## -జాబ్‌ల పేరుతో ఇద్దరూ మోసం చేశారు
## -వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు



**తరంగాలు-అమరావతి,**
ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి జగన్ మోసం చేశారని పిసి చీఫ్ షర్మిల అన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు చేసిన మోసం చాలదని... జాబు రావాలంటే జగన్ కావాలని ఘరానా మోసానికి తెరలేపారంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మాటల తూటాలు పేలుస్తునే ఉన్నారు. జగన్ ప్రభుత్వ తీరుపై, ఉద్యోగాల భర్తీపై ఎప్పుకటిప్పుడు జగన్‌ను షర్మిల విమర్శిస్తూనే ఉన్నారు. 'జగన్ మోహన్ రెడ్డి గారు.. 2.32లక్షల ప్రభుత్వ శాఖల ఉద్యోగాలు, 23వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని గద్దెనెక్కిన మీరు... 5 ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మవిమర్శ చేసుకోండి అంటూ విమర్శలు గుప్పించారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని.. జంబో డీఎస్సీ అని..ఏపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు అని నమ్మించి నిరుద్యోగులను నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని అన్నారు. మీ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తెచ్చి 2 లక్షల ఉద్యోగాలు నింపామని చెప్పుకోవడం తప్ప.. గౌరవంగా చెప్పుకొనే ఒక్క ఉద్యోగం భర్తీ చేశారా?' అని నిలదీశారు. నేటికీ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని వైఎస్ షర్మిల రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# టిడిపిలో చేరిన కట్టెపోగు

## -పార్టీలో ఇమడదలేకే వచ్చేశానని వెల్లడి
## -కండువా కప్పి ఆహ్వానించిన లోకేశ్



**తరంగాలు-అమరావతి**
సీఎం జగన్ సన్నిహితుడు, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు గురువారం టిడిపిలో చేరారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా సమక్షంలో ఆయన పసుపు కండువా కప్పుకొన్నారు. మంగళగిరి గ్రామీణ మండలం కురగల్లుకు చెందిన బసవరావు ఆధ్వర్యంలో పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. గతంలో జగన్‌కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖపట్నం వరకు ఆయన 2వేల కి.మీ పాదయాత్ర చేశారు. జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషన్ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. చంద్రబాబు నేతఅత్వంలో దళితుల అభివఅద్ధి సాధ్యమని నమ్మి తాము తెలుగుదేశంలో చేరుతున్నట్లు వెల్లడించారు.స్సీల కోసం తెచ్చిన 27 పథకాలను జగన్ రద్దు చేశారని, 188 మంది ఎస్సీలను ఊచకోత కోశారని లోకేశ్ ఆరోపించారు. కూటమి వచ్చాక ఎస్సీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్సీలకు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు

# వివేక్ కుటుంబంలో ముగ్గరికి టిక్కెట్లా?

## -మాదిగలకు ఎందుకు దూరం పెట్టారు: మోత్కుపల్లి



**తరంగాలు-హైదరాబాద్,**
కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. 80 లక్షల మంది ఉన్న మా మాదిగలకు ఒక్క టికెట్ ఇవ్వరు కానీ.. గడ్డం వివేక్ కుటుంబంలో మాత్రం 3 టిక్కెట్లు ఎలా ఇస్తారంటూ ఆయన నిలదీశారు. ఒక్క సీటుకు కూడా మా మాదిగలు అర్హులు కారా? మా మాదిగ కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పది మంది సీఎంలను చూశాను కానీ.. ఈ రకంగా మాదిగలకు టికెట్ ఇవ్వకుండా ఎవరూ లేరన్నారు.మాదిగలు ఓట్లు వేయకపోతే కాంగ్రెస్ భవిష్యత్ ఏంటీ? అంటూ ఆయన ప్రశ్నించారు. ఓ కాంగ్రెస్ నాయకుడిగా బాధపడుతున్నానన్నారు. మాదిగ జాతికి రిజర్వేషన్ లేనట్లుగా.. మూడు స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించకుండా అన్యాయం చేస్తుందని.. ఇది మాదిగ జాతికి అవమానకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం రోజు ప్రయత్నం చేస్తున్నా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం మోత్కుపల్లి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

## -రిమ్స్‌లో చేరిన 17మంది బాధితులు



**తరంగాలు-ఆదిలాబాద్,**
ఆదిలాబాద్ లోని భేలా మండలంలోని రేణిగూడ కుగ్రామంలో మట్టి త్రవ్వకాలు చేస్తున్న ఉపాధి కూలీలపై గురువారం తేనెటీగలు దాడి చేశాయి. తేనెటీగలు కుట్టడం వల్ల 17 మంది కూలీలు బాధితులయ్యారని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ధ్రువీకరించారు. వారిని ఆదిలాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో చేర్చారు. మిగతా 13 మందికి భేలాలోని సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. ఆదిలాబాద్ ఆసుపత్రిలో చేరినవారి పరిస్థితి ఇప్పుడు మెరుగ్గా ఉంది. బాధితులకు వైద్య సదుపాయం పెంచాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

# స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

## -జిపు యాత్ర ప్రారంభించిన కిష్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**
దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ, మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే.. మళ్లీ కుటుంబపాలన వస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# స్థిరమైన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం


## -ఉగ్రవాదం బలపడకుండా పదేళ్ళుగా కట్టడి
## -రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**తరంగాలు-రిషికేష్,**




దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు. సైనికులకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు.꜀÷టైర్꜀-లట్స్ అందజేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.

ఎడిటర్ : రఘం నాగరాజా | RNI . TELTEL / 2022 / 83463 | జాతీయ దిన పత్రిక తరంగాలు | Tharangalu Daily News Paper | ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...




# శ్రీలీలకు వచ్చిన బంపర్ ఛాన్స్ కొట్టేసిన మిమిత

ఫిల్మ్ మార్కెట్లోకి ఓ కొత్త హీరోయిన్ వస్తే.. ఇంకో హీరోయిన్ ఫిల్మ్ ఛాన్స్ ఏదో సందర్భంలో గల్లంతవుతుంది. ఇప్పుడు శ్రీలీల విషయంలోనూ ఇదే జరిగింది! తన కంటే ముందే టాలీవుడ్‌లో సక్సెస్ కొట్టిన కృతి షెట్టి ఛాన్స్‌ను.. తను పట్టేసినట్టే.. ఇప్పుడు మమిత బైజు కూడా శ్రీలీల బంపర్ ఆఫర్ను క్యాచ్ చేసింది. ఇదే టాక్ ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ నడుస్తోంది. ఎస్ ! కృతి షెట్టికి వరుస ఫ్లాపులు రావడంతో.. తన సినిమాల్లో చాలా వరకు హీరోయిన్‌గా రీప్లేస్ అయిన శ్రీలీల.. ఇప్పుడు తనే ఓ క్రేజీ హీరో సినిమా నుంచి మమిత కారణంగా రీప్లేస్ అయ్యారట. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కే సినిమాలో మొదట హీరోయిన్‌గా శ్రీలీలను అనుకున్నారట. కానీ ఈమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో.. ఇప్పుటి వరకు కాస్త వెయిట్ చేసే ధోరణిలో ఉన్నారట మేకర్స్. కానీ రీసెంట్గా ప్రేమలు సినిమాతో మమిత తెలుగు ఆడియెన్స్‌ను ఫిదా చేయడంతో.. తాజాగా తమ వెయిటింగ్ నిర్ణయాన్ని మార్చుకున్నారట.



# విజయ్ తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలావుంటే రంజాన్ కానుకగా విజయ్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రష్యాలో జరుపుకుంటుంది. రష్యాలో విజయపై యాక్షన్ సీన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# నాని సరసన భాగ్యశ్రీ భోర్సే

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ ? జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.








# రాజాసాబ్ విడుదలపై ఫుల్ కాన్ఫిడెంట్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి ప్రస్తుతం గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఇప్పుడు టాలీవుడ్ మూవీ లవర్స్ అందరి ఫోకస్ ఈ సినిమాపైనే ఉంది. రాజాసాబ్ టైటిల్‌తో వస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో మలయాళ భామ మాళవికా మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా టాక్ ప్రకారం 2025 సంక్రాంతి సీజన్‌లో విడుదల కానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. కానీ రాజాసాబ్ షూటింగ్ ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రిలీజ్‌డేట్‌పై అనుమానాలు నెలకొన్నాయి. అయితే ఈ వార్తల మాటెలా ఉన్నా మారుతి అండ్ టీం మాత్రం విడుదల విషయంలో చాలా కాన్ఫిడెంట్‌గా ఉందట. అనుకున్న సమయానికి సినిమా పూర్తి చేసి.. రాజాసాబ్‌ను వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే విషయంలో మారుతి టీం క్లారిటీతో ఉన్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. మరి ఈ చిత్రం అనుకున్న సమయానికే వస్తుందా..? లేదా.. అనేది చూడాలంటున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇందులో ప్రభాస్ తాతగా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. రాజాసాబ్‌లో రిద్ధి కుమార్ కీ రోల్ లో నటిస్తోంది. ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మరోవైపు మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కల్కి 2898 ఏడీ మే 9న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఫ్యామిలీ స్టర్‌పై నెగెటివ్ ప్రచారం ఫిర్యాదు వార్తలను తోసిపుచ్చిన దేవరకొండ ,

ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ రివ్యూలు ఇస్తున్న వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలకు నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో ఇప్పటిది కాదన్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఎన్నో అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు విజయ్ దేవరకొండపై విమర్శలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పలువురు నెటిజన్లు ట్రోలింగ్ చేశారు. దీనిపై విజయ్ టీమ్ మాదాపూర్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసింది. ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల కామెంట్స్ చేస్తున్నారని తెలిపింది. ఆ పోస్టుల ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరింది.

